# కావ్యప్రయోజనాలు

ఉపన్యాసకుడు

డా.రామక పాండురంగ శర్మ

# కావ్యానికి ప్రయోజనం ఉంటుందా?

- ప్రయోజనం లేనిది ఎవరైనా ఏ పనైనా చేస్తారా ?
- ప్రయోజనమనుద్దిశ్య న మందోపి ప్రవర్తతే

- మరి కావ్యప్రయోజన మనేది కవికా ? పాఠకునికా ?
- ఇద్దరికీనూ....

# కావ్యప్రయోజనాలు

1. కావ్యం సద్ దృష్టాఽదృష్టార్థం ప్రీతికీర్తిహేతుత్వాత్|

- వామనుడు, కావ్యాలంకారసూత్రవృత్తిః

(కీర్తిం స్వర్గఫలం ప్రాహుః ఆసంసారం విపశ్చితః| - తౌతభట్టు , కావ్యస్వరూపం)

(కావ్యంవల్ల ప్రీతి,కీర్తి కలుగడంవల్ల దృష్ట,అదృష్ట ఫలాలు లభిస్తాయి)

2. చతుర్వర్గ ఫలప్రాప్తిః సుఖా దల్పధియామపి|

కావ్యాదేవ యత స్తేన తత్స్వరూపం నిరూప్యతే|| - విశ్వనాథుడు, సాహిత్యదర్పణమ్

(అల్పబుద్ధులకు కూడా సులువుగా చతుర్వర్గఫలప్రాప్తి కలుగుతుంది)

# కావ్యప్రయోజనాలు

3. ధర్మార్థ కామమోక్షేషు వైచణ్యం కలాసు చ।
   కరోతి కీర్తిం ప్రీతిం చ సాధుకావ్యనిషేవణమ్(నిబంధనమ్)

(మంచి కావ్యాన్ని రాయడం/చదవడం వల్ల ధర్మార్థకామమోక్షాల్లో, కళలయందు పాండిత్యాన్ని, కీర్తిని,ప్రీతిని కలిగిస్తుంది) – భామహుడు, కావ్యాలంకారః.

4. కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే।
   సద్యః పరనిర్వృతయే కాంతాసమ్మితతయోపదేశయుజే॥ మమ్మటుడు, కావ్యప్రకాశః

( కావ్యం వల్ల యశస్సు,సంపద,వ్యవహారజ్ఞానం, అమంగళనాశం, సద్యః రసానందం, కాంతాసమ్మితమైన ఉపదేశము కలుగుతాయి.)

# కావ్యప్రయోజనాలు

5. యద్ వేదాత్ ప్రభుసమ్మితాదధిగతం శబ్దప్రధానాత్ చిరం
యచ్చార్థప్రవణాత్ పురాణవచనా దిష్టం సుహృత్సమ్మితాత్।
కాంతా సమ్మితతయా యయా సరసతా మాసాద్య కావ్యశ్రియా
కర్తవ్యే కుతికీ బుధో విరచిత స్తస్మై స్పృహాం కుర్మహే ॥ (విద్యానాథుడు, ప్రతాపరుద్రీయం)

6. వేదంబుల్ నృపశాసనంబులు; సుహృద్ విజ్ఞాపనంబుల్ పురా
ణాది గ్రంథము; లంగనాజన విలాసాలాప లీలాసమ
ప్రాదుర్భావములౌర కావ్యములు కర్తవ్యోపదేశక్రియా
వాద ప్రక్రియనెన్న కావ్యమహిమల్ వర్ణింపగా శక్యమే.(భట్టుమూర్తి, కావ్యాలంకారసంగ్రహం)

# ఉపదేశము...

| | | |
|---|---|---|
| వేదాలు | శబ్దప్రధానాలు | ప్రభుసమ్మితాలు |
| పురాణాదులు | అర్థప్రధానాలు | మిత్రసమ్మితాలు |
| కావ్యాలు | రసప్రధానాలు (సరసములు) | కాంతాసమ్మితాలు |

# కావ్యప్రయోజనాలు

| | |
|---|---|
| 1. ధర్మం | 6. ప్రీతి |
| 2. అర్థం | 7. వ్యవహారజ్ఞానం |
| 3. కామం | 8. శివేతరక్షతి |
| 4. మోక్షం | 9. సద్యః పరనిర్వృతి |
| 5. కీర్తి | 10. కాంతాసమ్మితోపదేశం |

Teluguthesis.com

# కావ్యప్రయోజనాలు

1. ధర్మం :- కావ్యగత భగవత్ స్తోత్రాదులవల్ల, ధర్మ ప్రబోధం వల్ల . . . .
2. అర్థం :- ధావకాది కవులకు శ్రీహర్షాదుల వలన . . .
3. కామం :- అర్థ లాభంవల్ల కోరికలు నెరవేరుట
4. మోక్షం :- ధర్మ సిద్ధివల్ల మోక్ష సిద్ధి
5. కీర్తి :- కాళిదాసాదులకు కీర్తి కలిగింది
6. ప్రీతి :- ఆనందం కలుగుతుంది

# కావ్యప్రయోజనాలు

7. వ్యవహారజ్ఞానం :- విష్ణుశర్మ కథలవల్ల రాకుమారులకు విశేషమైన జ్ఞానం కలిగింది.

8. శివేతరక్షతి :- మయూరకవికి సూర్యశతక రచనవల్ల సూర్యానుగ్రహం, నారాయణభట్టతిరీ కవికి నారాయణీయం రచనవల్ల ఆరోగ్యం చేకూరింది.

9. సద్యః పరనిర్వృతి :- వెంటనే రసానందం కలుగుతుంది.

10. కాంతాసమ్మితోపదేశం :- కాంతోపదేశంలా ఆనందంగా ధర్మమార్గంలో పెడుతుంది.

# ధన్యవాదాలతో ....

డా. రామక పాండురంగ శర్మ

http://academy.teluguthesis.com/

సమర్పణ